www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 75 గురువారం, జూలై 30, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

## - కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



**న్యూఢిల్లీ,జూలై 29 :**ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను మిగతా2లో...

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**● వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం ● విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం ● పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్ ● బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా**



**న్యూఢిల్లీ,జూలై 29 :** వాడీవేడీ చర్చలు.. విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన మిగతా2లో...

## గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

**ఉత్పాదక సామరథ్యం మెరుగు పర్చాలి**

**చక్కెర పరిశ్రమల పునరుద్దరణ కమిటీతో సిఎస్ చర్చలు**


2లో

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**పోలీస్ శాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు**

**మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల**


2లో

# పులుల సంరక్షణ మన బాధ్యత

**- భూమ్మీద జీవించే హక్కు సమస్త జీవరాశులది**

**- అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ**



**హైదరాబాద్,జూలై 29 :** పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించు కుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. పులుల సంరక్షణకు మిగతా2లో...



## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

**- వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం**

**- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు**

**- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,జూలై 29 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో మిగతా2లో...

## టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

**- నకిలీ వెబ్‌సైట్ గుర్తించిన టిటిడి అధికారులు**



**తిరుమల,జూలై 29 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా ఫేక్ వెబ్‌సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు మిగతా2లో...

## చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక బృందం భేటీ



**అమరావతి,జూలై 29 :** ఏపీ సీఎం చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం భేటీ అయింది. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో మాస్టర్ హిల్, షెంగ్ హుయ్ టెక్ తదితర మిగతా2లో...



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

**- పర్యావరణ అనుమతులు చెల్లుబాటు**

**- సుప్రీంకోర్టులో ఉపశమనం**

**న్యూఢిల్లీ,జూలై 29 :**తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వా యర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర మిగతా2లో...

# ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

**● బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు ● హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్**



**హైదరాబాద్,జూలై 29 :** హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపో యిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. మిగతా2లో...

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3–5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5–10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ–పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నా మని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷–లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే

# గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

**హైదరాబాద్,జూలై 29** :రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతో పాటు చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం గురువారం సచివాలయం లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చెరకు రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం 7 కర్మాగారాలు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. రి పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 2026?27 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.మావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ, చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత రైతులకు ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు. చెరకు ద్వారా చక్కెరతో పాటు ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పులుల సంరక్షణ మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సిసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు.ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా



నిలిచిందని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రా బాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వులో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్ష ణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్ర మాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. అడవులను కాపాడుకుందామని, వన్యప్రా ణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని మంత్రి సురేఖ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్స వం సందర్భ ంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి 'అటవీ సం పదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజా యి తీ, సేవా భావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెల ంగా ణను అందించాలి' అని మంత్రి దిశా నిర్దేశం చేశారు.

# చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక బృందం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఎయిర్‌పోర్టులు, రైలు, రోడ్డు మార్గాల పటిష్టమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ తదితర అంశాలను తైవాన్ బృందానికి సీఎం వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వారికి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు జారీ చేయటంతో పాటు పూర్తిస్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**హైదరాబాద్,జూలై 29** : తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ÷ర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ రైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది. దరఖాస్తు చేసుకునే ముందే నోటిఫికేషన్‌లో పేర్కొన్న దేహదారుఢ్య, వైద్య ప్రమాణాలకు తాము తగినట్లుగా ఉన్నామో లేదో తెలుసుకోవడానికి సివిల్ సర్జన్‌తో పరీక్షించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఆన్‌లైన్ అప్లికేషన్ దాఖలు చేయడానికి తెలంగాణ ఎస్సీ కేటగిరీ అభ్యర్థులు తమ ఉపకుల వర్గీకరణ స్పష్టంగా ఉండేలా కుల ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్ తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించి తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

(మొదటి పేజీ తరువాయి)

నియమించినట్లు చెప్పారు. 50–60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ, పార్టీ – ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించారు. నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్‌లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్‌సైట్‌గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్‌లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్‌సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్‌సైట్ అడ్రస్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# జిల్లాలో టైగర్ కారిడార్ గా పాండవుల గుట్ట.

**- జిల్లా డీఎఫ్ఓ జి కృష్ణ గౌడ్.**









రేగొండ,జులై29(పీపుల్స్ న్యూస్) జంతువుల వేట వలన పెద్ద పులులు కనుమరుగవడం వల్ల భూపాలపల్లి అటవీ ప్రాంతాన్ని టైగర్ కారిడార్ గా ఏర్పాటు చేసేందుకు పాండవుల గుట్ట టైగర్ గా తీర్చిదిద్దుతామని జిల్లా డీఎఫ్ఓ జి కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ పెద్దపులుల దినోత్సవన్నీ బుధవారం రేగొండ మండలం పాండవుల గుట్టలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ పెద్ద పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, భూపాలపల్లి అటవీ శాఖ,భూపాలపల్లి పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ( యూ ఎఫ్ ఈ పి) వరంగల్ జన విజ్ఞాన వేదిక , ఎకో క్లబ్,భూపాలపల్లి హరిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,ఇతర పర్యావరణ ప్రేమికుల భాగస్వామ్యం లో భూపాలపల్లి జిల్లా లోని పాండవుల గుట్ట వద్ద ట్రెక్ వాక్, టైగర్ టాక్ అవగాహనా కార్యక్రమం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా జిల్లా డిఎఫ్ఓ జి కిస్టాగౌడ్ హాజరై మాట్లాడుతూ ఒకప్పుడు పెద్ద పులులకు నిలయమయిన భూపాలపల్లి అడవులు నేడు వాటి మనుగడకు ఆహారమయిన శాఖాహార జంతువుల వేట వల్ల పెద్ద పులులు కనుమ రుగవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద పులుల సంరక్షణ కఠిన శిక్షలతో పాటు ప్రజల భాగస్వా మ్యం ,ప్రజలకు అవగాహన తో సాధ్యం అని,భూపాలపల్లి అడవు లు ప్రఖ్యాతి కలిగినవి ఇక్కడ అటవీ పర్యాటకం ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని,ప్రజలను చైతన్య పరుస్తూ అటవీ సంరక్షణ చేపట్ట నున్నట్లు, అంతేకాకుండా టైగర్ కారిడార్ గా తీర్చి దిద్దే ప్రతిపాదనలు చేపట్ట నున్నట్టు డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత అటవీ జిల్లా అధికారులు కాజీపేట పురుషోత్తం, జి సారయ్య తో పాటు సందీప్ రెడ్డి,అప్పల కొండయ్య అటవీ డివిజన్ అధికారులు, అటవీ క్షేత్ర అధికారులు,క్షేత్ర స్థాయి సిబ్బంది, యూ ఎఫ్ ఈ పి ప్రధాన కార్యదర్శి టీ శ్రవణ్ కుమార్,జన విజ్ఞాన వేదిక భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ,భూపాలపల్లి ఎకో క్లబ్ సాజిద్ అలీ,రహీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో వెంకటేశ్వర్లు పర్యావరణ గీతం ,పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ ,స్థానిక చెల్పూర్ రేంజర్ చంద్రమౌళి వందన సమర్పణ తో కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. పెద్ద పులుల జాతీయ దినోత్సవ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నరహీం పాముల ప్రదర్శన ఇవ్వడం ఆకర్షించాయి.

# కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే జరిమానా

**- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 29( పీపుల్స్ న్యూస్) వెంకటాపూర్‌రోడ్లపై ట్రాక్టర్లు కేజ్‌వీల్స్‌తో తిరిగితే జరిమానా తప్పదని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రోడ్లపై ట్రాక్టర్ కేజీ వీల్స్ తో వెళ్లాలంటే కేజి వీల్స్ కు వెడల్పు పట్టీలు పెట్టుకొని పోవాలని తెలిపారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్డుపై తిరిగితే మొదటిసారి రూ. 5వేలు, రెండోసారి రూ. 10 వేలు జరిమాన ాతోపాటు ట్రాక్ట ర్ సీజ్ చేస్తామన్నారు.ట్రాక్టర్ల యజమానులు ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేయిస్తే ట్రాక్టర్లు నడిపే వారు కేజ్‌వీల్స్‌ను ఉపయోగించి ధ్వంసం చేయడం సరి కాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నడిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన దుస్స సధాకర్..



రేగొండ,జూలై 29 (పీపుల్స్ న్యూస్) గోరికొత్తపల్లి మండలం చెంచుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న దుస్స సధాకర్ గురు పౌర్ణమి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 2026 సంవత్సరానికి గురు పౌర్ణిమ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దుస్స సధాకర్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ధార్మిక సేవా సంస్థ జిల్లా ప్రెసిడెంట్ కర్ర జై పాల్ రెడ్డి కో కన్వీనర్ చేతుల మీదుగా అందుకున్నారు.వ్యాస పౌర్ణిమ సందర్భంగా భూపాల్ పల్లి జిల్లా కేంద్రం లోని సుభాష్ నగర్ లోని సీత రామ చంద్ర దేవాలయం లో జిల్లా ధార్మిక సేవ సంస్థ ఆధ్వర్యం లో వ్యాస పౌర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి జిల్లాలోని వివిధ మండలాల లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది .సన్మాన మహోత్సవములో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సథాకర్ అందుకోవడం జరిగింది దుస్స సధాకర్ అంకితభావం వృత్తినిబద్ధత కలగలిసిన ఉపాధ్యాయుడని ధార్మిక సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు.పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి కామిడి సతీష్ రెడ్డి సూదం సాంబమూర్తి కుసుమ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు విజ్ఞప్తి

- **ములుగు సబ్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాము.**






ములుగు జిల్లా ప్రతినిధి జూలై 29 (పీపుల్స్ న్యూస్) భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు లేదా రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించరాదు.తల్లిదండ్రులు తమ పిల్లలను వరద నీటి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు, పశు వుల కాపరులు వర్షం మరియు పిడుగులు పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలి.వాహనదారులు భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో, ముఖ్యంగా రాత్రి వేళల్లో, అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాలి. రహదారుల పరిస్థితిని తెలుసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాలు చేపట్టాలి. ఎక్కడైనా రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, వరద నీరు చేరడం లేదా రహదారులపై నీరు ప్రవహించడం వంటి పరిస్థితులు ఎదురైతే, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ వారికి పూర్తి సహకారం అందించాలి.ములుగు జిల్లా పోలీసు సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాలు, వాగులు, ప్రధాన రహదారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రజల ందరూ పోలీసు శాఖ ఇతర ప్రభుత్వ శాఖలు జారీ చేసే సూచ నలు, హెచ్చరికలను పాటిస్తూ తమ భద్రతతో పాటు ల భద్రత కు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎన్. రవీం దర్‌సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్ డి పి ఓ), ములుగు

# గురు పౌర్ణమి రోజు సూదం సాంబమూర్తికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు..



రేగొండ, జూలై 29(పీపుల్స్ న్యూస్) గురు పౌర్ణమి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చిట్యాల మండలంలోని జడ్పీహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)గా విధులు నిర్వహిస్తున్న సూదం సాంబమూర్తికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేశారు.జిల్లాలోని 12 మండలాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో ప్రతి మండలం నుంచి ఒక్కో ఉత్తమ ఉపాధ్యాయుడిని ఎంపిక చేసి, వారు విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిట్యాల మండలం నుంచి జడ్పీహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో విశేష సేవలు అందిస్తున్న సూదం సాంబమూర్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం విశేషం.ఈ అవార్డును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధార్మిక సంస్థ అధ్యక్షులు కర్ర జయపాల్ రెడ్డి అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సూదం సాంబమూర్తి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు ఎంతో గౌరవాన్ని తీసుకురావడంతో పాటు నా బాధ్యతను మరింత పెంచింది. విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని అవార్డు గ్రహీత సాంబమూర్తి తెలిపారు.సాంబమూర్తికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల రేగురి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, కామిడి సతీష్ రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

- **చీకుపల్లి--పెద్దగొల్లగూడెం ఇసుక వాగు రోడ్డు పరిస్థితిని పరిశీలించిన**
- **జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**









ములుగు జిల్లా ప్రతినిధి జూలై 29( పీపుల్స్ న్యూస్) జిల్లా లో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.బుధవారం వాజేడు మండలం చీకుపల్లి--పెద్దగొల్లగూడెం ఇసుక వాగు డైవర్షన్ రోడ్డు పరిస్థితిని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించి ప్రత్యామ్నాయ రహదారి పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబధిత అధికారులను ఆదేశించారు. వాజేడు మండలాల పరిధిలో చీకుపల్లి--పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరద నీరు రావడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు దెబ్బ తినడంతో తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి--163పై వాహనాల రాకపోకలు తాత్కాలికంగా నిలపడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు వరద ప్రవాహం తగ్గిన అనంతరం ప్రత్యామ్నాయ రహదారిని అత్యవస రంగా పునరుద్ధరించి రాకపోకలను పునరుద్ధరించేందు కు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రస్తుత వరద ఉధృతి అధికంగా ఉండటంతో పైపులు దెబ్బతినకుండా డైవర్షన్ రోడ్డుకు ఇరువైపులా కాల్వలు తవ్వి నీటిని మళ్లిస్తున్నట్లు తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన వెంటనే రోడ్డును తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరు నాగారం ఏ ఎస్పీ మనన్ భట్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కొండా కృపాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంథా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ సి వై పుల్లయ్య.



ఖమ్మం /జులై 29/(పీపుల్స్ న్యూస్ ) ఖమ్మం జిల్లా లో బలమైన విప్లవ పార్టీ అగు సిపిఐ యమ్ ల్ మాస్ లైన్ (ప్రజాపందా )కీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన పేదల పెన్నిధి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సలిపే విప్లవ కెరటం, ఉద్యమాల సారథి, జ్ పుల్లయ్య గారికి విప్లవ అభినందనలు విద్యార్థి దశ నుండి పోరాటలను పురుడుపోసుకొని పార్టీ నే కుటుంబశీ. గా భావించి ఎన్నో నిర్భందాలు అక్రమ కేసులు జైలు జీవితం ఆస్తులుగా పెంచుకొని పేద ప్రజలే నిజమైన మట్టి మనసులు చైతన్యం కావాలని ప్రజలలో ఉంటు నిజమైన కమ్యూనిస్ట్ కీ నేడు దక్కిన గౌరవం సమాజం లో కష్ట పడి పని చేస్తున్న కార్యకర్తలకీ మాస్ లైన్ పార్టీ ఇచ్చిన గొప్ప తనం అందుకే జూ× (మీా )మాస్ లైన్ (ప్రజా పందా )పార్టీ కీ విప్లవ జే. జే జే.

గురువారం,
జూలై 30, 2026
పీపుల్స్ న్యూస్



# గురువుల మహిమను చాటిన గురుపౌర్ణమి వేడుకలు.

**- గురుభక్తితో నిండిన శ్రీ సత్యనారాయణ గీతా మందిరం.**



దౌల్తాబాద్, జూలై 29(

గురుపౌర్ణమి సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ గీతా మందిరంలో బుధవారం గురుపూజా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, ప్రత్యేక పూజలు, గురుపూజ, వేద మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా సాగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన భక్తులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానమార్గంలో నడిపించే మహనీయులు గురువులని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి ధర్మమని, గురుపౌర్ణమి వంటి పర్వదినాల ఆచరణ ద్వారా ఆధ్యాత్మిక విలువలు, సంస్కారాలు మరింత బలోపేతమవుతాయని వివరించారు.అనంతరం భక్తులు గురువులకు పాదపూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ముగింపులో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గాభవానిని దర్శించుకున్న పూసల సంఘం నాయకులు.

**- వనదుర్గా భవాని సన్నిధిలో ప్రత్యేక పూజలు.**

దౌల్తాబాద్ జూలై 29



కరీంనగర్ నియోజకవర్గ పూసల సంఘం నాయకులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొంది సమాజం సుఖశాంతులు, అభివృద్ధితో వర్ధిల్లాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గ పూసల సంఘం గౌరవ అధ్యక్షుడు కోనేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఖమ్మం శ్రీనివాస్, కోశాధికారి కోనేటి శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి శ్రీనివాస్‌తో పాటు సంఘం సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**- బంగారం వెండి నగదు అపహరణ**





రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/జూన్29(

గంభీరావుపేట మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు.ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది కుటుంబ సభ్యు లు తెలిపిన ప్రకారం ఇంట్లో నుంచి సుమారు8తులాల బంగారం15 తులాల వెండి30 వేలు నగదు దుండగులు అపహరించరూ.రెండు రోజుల క్రితం ఇంటి యజమాని పత్తి స్వామి తన మామ ఆనారోగ్యంతో. కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వేల్లగా ఇదే అదునుగా భావించిన దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు.ఇంటి పక్కన నివసించే బెజవాడ శ్రీదేవి. ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని గమనించి.యజమానికి సమాచారం అందించింది దీంతో పత్తి స్వామి ఇంటికి చేరుకొని పరిశీలించగా.ఇంటి తాళం పగలగొట్టి.ఇంట్లోని రెండు బీరువాల్లో భద్రపరిచిన బంగారం.వెండి.నగదు. గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి పరాలైనట్లు పోలీసులకు సమాచారం అందిగా.డి.ఎస్.పి నాగేంద్ర చారి.సిఐ వెంకటేష్.ఎస్సై శ్రీకాంత్.ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు

# వరద సహాయక చర్యలకై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

రామగుండం,జులై 29 (

వరద సహాయక చర్యల కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి,కమీషనర్.జె.అరుణ శ్రీ తెలిపారు.ఫోన్ నెం 9603666444, 1800 4257062 (టోల్ ఫ్రీ ) ,9392483959 లకు సమాచారం అందిస్తే తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు నిరంతరాయంగా పని చేస్తుందని తెలిపారు.

# సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం
- ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





ఖమ్మం/ జూలై29/పీపుల్స్ న్యూస్ )

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి జోడేడ్లలా, రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. డాక్యా తండా గ్రామంలో రూ.1.41 కోట్ల వ్యయంతో మంగళగూడెం-- డాక్యా తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అనంతరం పల్లెగూడెం గ్రామంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుండి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు కేంద్ర బిందువని, పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాల వల్లే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ స్థాయి వరకు చేరుతున్నాయని వివరించారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున 9 రోజుల్లో 9200 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశామని, వరి రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వరిధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లను రూ. 2 లక్షల వరకు ఉన్న రైతుల రుణమాఫీ అమలు చేసి రైతులపై ఉన్న ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మద్దతు కార్యక్రమాలను కూడా ప్రభుత్వం విస్తృతంగా అమలు చేస్తోందన్నారు.

మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి అన్నారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మొదటి విడతలో సుమారు నాలుగున్నర లక్షల ఇళ్లు, రెండో విడతలో రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు మొత్తం ఏడు లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో ఇంకా మిగిలిన గ్రామాలకు ఇళ్లు మంజూరు చేయనున్నామని, మూడో, నాలుగో విడతల్లో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ నగర్‌లో తాగునీటి నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు

- వర్షాకాలంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం
- క్లోరిన్ పరీక్షలు నిర్వహించి టాబ్లెట్ల పంపిణీ చేసిన అధికారులు

బాలానగర్ జులై 30 ( పీపుల్స్ న్యూస్)



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీని దయాళ్ నగర్ బస్తీలో వర్షాకాలంలో తాగునీటి కలుషితాన్ని నివారించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులు విస్తృతంగా పర్యటించి తాగునీటి నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. బుధవారం వర్షాల ప్రభావంతో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, కాలనీ ప్రజలకు క్లోరిన్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ తనిఖీల్లో డైరెక్టర్ నారాయణ, జనరల్ మేనేజర్ హారీ శంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, మేనేజర్ సైద్ అబ్దుల్ జాకీ పాల్గొన్నారు. అధికారులు కాలనీలోని తాగునీటి సరఫరా వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించి, వివిధ ప్రాంతాల నుంచి నీటి నమూనాలను సేకరించి క్లోరిన్ స్థాయిలను పరీక్షించారు. తాగునీరు ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అవసరమైన చర్యలను చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. వర్షాకాలంలో పైప్‌లైన్లలోకి వర్షపు నీరు చేరడం, నిల్వ నీటి ప్రభావం, మురుగునీరు కలిసే ప్రమాదం వంటి కారణాలతో నీటి ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. అందువల్ల ప్రజలు తాగునీటిని శుద్ధి చేసుకుని మాత్రమే వినియోగించాలని సూచించారు.ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబానికి క్లోరిన్ టాబ్లెట్లు అందజేశారు. ఈ టాబ్లెట్లను అధికారులు సూచించిన విధంగా నిర్ణీత మోతాదులో నీటిలో వేసి కొంత సమయం తర్వాత మాత్రమే వినియోగించాలని అవగాహన కల్పించారు. ఇలా చేయడం ద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లు వంటి హానికర సూక్ష్మజీవులను నిర్మూలించి నీటిని మరింత సురక్షితంగా ఉపయోగించవచ్చని తెలిపారు. అదేవిధంగా కాలనీలోని నీటి నిల్వ ట్యాంకులు, పైప్‌లైన్‌లు, పంపిణీ వ్యవస్థలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయడం, ఎక్కడైనా నీటి కలుషితంపై అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని స్థానిక ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా అధికారులు కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, నీటి ఒత్తిడి, నాణ్యతకు సంబంధించిన అంశాలపై ప్రజలు చేసిన సూచనలు, ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీన్ దయాళ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలో ప్రత్యేకంగా పర్యటించి తాగునీటి నాణ్యతను పరిశీలించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ ప్రజలకు క్లోరిన్ టాబ్లెట్లను పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అదేవిధంగా ఆరు బస్తీలలో డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని అధికారులు సూచించిన విధంగా ప్రతి కుటుంబం క్లోరిన్ టాబ్లెట్లను వినియోగించి సురక్షితమైన తాగునీటిని ఉపయోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా పరిశుభ్రతను పాటిస్తూ, తాగునీటిని మూతపెట్టి నిల్వ చేయడం, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తమ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమం ద్వారా వర్షాకాలంలో తాగునీటి నాణ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ప్రజలకు మరింత భరోసాను కల్పించాయి. అధికారులు ప్రజల సమన్వయంతో పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటి సరఫరా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ లని ఈ సందర్భంగా కోరారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు దత్తాత్రేయ స్వామి, శ్రీ షిరిడీ సాయిబాబా దర్శనం చేసిన బండి రమేష్

**-- ప్రజలందరికీ గురువుల ఆశీస్సులు, దైవ అనుగ్రహం కలగాలని ఆకాంక్ష**

బాలానగర్ జులై 30 ( పీపుల్స్ న్యూస్)



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్‌నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ భరత్‌నగర్ కాలనీలోని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి ఆలయంతో పాటు శ్రీ సాయి అయ్యప్ప స్వామి ఆలయంలోని శ్రీ షిరిడీ సాయిబాబా వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ బండి రమేష్ కు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువుల మహిమను స్మరించుకుంటూ దేశం, రాష్ట్రం, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆయన ప్రత్యేకంగా ప్రార్థించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, గురువు అనేది మన జీవితానికి మార్గదర్శి అని, గురువు చూపిన బాటలో నడిచిన వారందరూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు దైవంతో సమానమైన స్థానం ఉందని, గురు పౌర్ణమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే మహత్తర ఆధ్యాత్మిక వేడుక అని అన్నారు. అలాగే షిరిడీ సాయిబాబా బోధించిన మానవత్వం, సేవా భావం, ప్రేమ, సామరస్యం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర సహకార భావన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, సూర్యనారాయణ మూర్తి, నాగేశ్వర్ రావు, నరేష్ కుమార్, కృపాకర్, సత్తయ్య, వేణు, సంతోష్ కుమార్, గాలి బాలాజీ, కె. దినేష్ కుమార్, అనిల్ కుమార్, రామకృష్ణ, గోపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆలయ అర్చకులు బలరామకృష్ణ శర్మ, వీరేశం, నరేందర్, రవి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, భక్తులు బండి రమేష్ కు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించే కార్యక్రమాల్లో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక దర్శన కార్యక్రమం భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# ఆషాఢ పూర్ణిమ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధని సంస్కృత కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**-- గురువే జ్ఞానదాత.. గురువే సంస్కృతి పరిరక్షకుడు**
**-- వక్తల సందేశం..**
**-- వేదవ్యాస మహర్షికి నివాళులు.. అధ్యాపకులకు ఘన సత్కారం.. సంస్కృత శ్లోకాలతో ఆధ్యాత్మిక వాతావరణం....**



బాలానగర్ జులై 30 ( పీపుల్స్ న్యూస్)
తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధని సంస్కృత కళాశాలలో ఆషాఢ పూర్ణిమ (గురు పూర్ణిమ) మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కళాశాల ప్రాంగణంలో "గురుపూజోత్సవ" కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. గురుపరంపర గొప్పతనాన్ని చాటి చెప్పేలా జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బానోత్ సురేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని వేదవ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళగానాల మధ్య సభ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు దైవం తరువాత అత్యున్నత స్థానం కల్పించబడిందని పేర్కొన్నారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించేవారే నిజమైన గురువులని కొనియాడారు. వ్యక్తిత్వ వికాసానికి, విలువలతో కూడిన జీవిత నిర్మాణానికి, ధర్మబద్ధమైన సమాజ నిర్మాణానికి గురువుల పాత్ర అపారమని వివరించారు. సనాతన ధర్మ పరిరక్షణలో, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు వంటి భారతీయ జ్ఞాన సంపదను భావితరాలకు అందించడంలో సంస్కృత భాషకు విశిష్ట స్థానం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆ భాషను సంరక్షించి, విస్తరించడంలో సంస్కృత కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు తమ గురువులను ఎల్లప్పుడూ గౌరవిస్తూ, వారు చూపిన సన్మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని సూచించారు. గురుపూజోత్సవంలో భాగంగా కళాశాలలో సేవలందిస్తున్న అధ్యాపకులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి గురువందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక శోభను చేకూరుస్తూ విద్యార్థులు గురు స్తోత్రాలు, సంస్కృత శ్లోకాలను భక్తిశ్రద్ధలతో ఆలపించారు. వారి గానంతో సభా ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. గురుపరంపర వైభవాన్ని, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బానోత్ సురేందర్‌తో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, ప్రతినిధులు, విద్యార్థులు వైష్ణవి, సాయి ఖ్యాతి, గాయత్రి, అన్నపూర్ణ, వినయ్ చారి, దినేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంస్కృత భాషాభిమానులు, భక్తులు విశేష సంఖ్యలో హాజరై గురుపూజోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గురు పూర్ణిమ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, గురువుల పట్ల కృతజ్ఞతను వ్యక్తపరచే పవిత్రమైన సందర్భంగా భావించాలని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు గురు–శిష్య పరంపర ఔన్నత్యాన్ని భావితరాలకు చేరవేస్తాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న అందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.

# వేలాదిమంది విద్యార్థులను కరాటేలో నిష్ణార్థులను తీర్చిదిద్దిన ఘనత శాలం బిన్ ఉమర్ మాస్టర్ దీ ..

**- గురు పూర్ణిమ సందర్భంగా మాస్టర్ ను సత్కరించిన వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



నారాయణపేట, జూలై 29
మక్తల్ ప్రాంతానికి సంబంధించి కరాటే అంటే శాలం మాస్టర్... షాలం మాస్టర్ అంటే కరాటే అనే విధంగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారని, కరాటే లో వేలాది మంది విద్యార్థులను నిష్ణార్థులుగా తీర్చిదిద్దిన ఘనత శాలం బిన్ ఉమర్ మాస్టర్ దేనని, ప్రస్తుతం ఉన్న ఎంతోమంది కరాటే మాస్టర్లు ఆయన వద్ద నేర్చుకున్న వారేనని, కరాటే లో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఘనత శాలం మాస్టర్ దని 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని కొనియాడారు. బుధవారం గురుపూర్ణిమ పురస్కరించుకొని శాలం బిన్ కుమార్ మాస్టారు ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరాటే లో శాలం మాస్టర్ చేసిన సేవలను కొనియాడారు. కరాటే తో మెరుగైన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత అలవాటుతోందని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కూరి రవికుమార్, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నీలగౌడ్, కరాటే మాస్టర్లు అమ్రేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన యువ రైతు ఆర్థిక భరోసా కల్పించిన.

**- బిఆర్ఎస్ యువ నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి.**





రేగొండ,జులై27(పీపుల్స్ న్యూస్)
వ్యవసాయ పనుల నిమిత్తం కరెంటు మోటార్ వేయబోయి విద్యుత్తు షాక్ కు గురై యువ రైతు కడపాక సాగర్ మృతి పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి సంతాపం ప్రకటించి ఆర్థిక సాయం అందజేశారు.గోరికొత్తపల్లి మండలం దామరంచపల్లి గ్రామానికి చెందిన యువ రైతు కాడపాక సాగర్ మంగళవారం వ్యవసాయ పనుల్లో భాగంగా వరి నారుమడికి నీరు పెట్టేందుకు కరెంట్ మోటర్ ఆన్ చేస్తుండగా,విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువ రైతు సాగర్ మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతుల తనయుడు రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి మృతిని కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాగర్ మృతిచెందగా పోస్ట్ మార్టం నిమ్మిత్తం పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరకాల ఆసుపత్రికి వెళ్ళి సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, పార్టీ పరంగా మరింత భరోసా కల్పిస్తామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి మృతుని కుటుంబానికి భరోసా కల్పించారు. పరామర్శ కార్యక్రమంలో భాగంగా గౌతమ్ రెడ్డి వెంట స్థానిక మాజీ సర్పంచ్ జూపాక నీలంబరం,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్త కృష్ణారెడ్డి, జూపాక భాస్కర్, కోరపాక రాజు, జూపాక దాసు, వైనాల నరేష్, మాజీ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, బిఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

# వర్ష భావాన్ని కలిసికట్టుగా అధిగమిద్దాం : ఏవో పద్మజ



రాజాపేట జూలై 29
ప్రస్తుత ఎల్ నినో ప్రభావం వర్షా బావ పరిస్థితులను కలిసి కట్టుగా అధిగమిద్దామని ఆరుతడి పంటలు రైతులు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని పద్మజ అన్నారు. బుధవారం రాజపేట మండలం పాముకుంట రైతు వేదికలో పాముకుంట క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు ప్రజాప్రతినిధుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల్లో ఆరితడి పంటల విత్తనాలు రానున్నాయని రైతులు వాటితోటే సేద్యం చేసి సమస్యను అధిగమించాలని కోరారు. ఉలవలు నువ్వులు జొన్నలు పంటలు వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పి ఎస్ సి ఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాముకుంట సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# మెట్టుపల్లి దేవాలయానికి శ్రీ రామ హృదయ కలశం

**-శ్రీరాముని అష్టోత్తరాలతో కలశానికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు**



(మొగుళ్ళ పల్లి) భూపాల పల్లి ప్రతినిధి జూలై 29( పీపుల్స్ న్యూస్)

లోక కళ్యాణార్థమై శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో శ్రీరామ హృదయం అనే కలశాన్ని వరంగల్, హన్మకొండ జిల్లాల వికాస తరంగాని అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో గల భక్తాంజనేయ స్వామి దేవాలయానికి ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు గ్రామంలోని తులసి మాత భజన బృందం, లలిత మాత భజన బృందం మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామంలోని మహిళలు, భక్తులు కలశాన్ని భజనలతో, కోలాటాలతో, రథం మీద శోభాయాత్రగా. .గ్రామంలోని పురవీధులలో దేవాలయానికి తీసుకెళ్లారు. బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయ అర్చకులు శ్రీ తుమ్మ కృష్ణమూర్తి భక్తులచే శ్రీరాముని అష్టోత్తరాలతో శ్రీరామ హృదయ కలశానికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. మొగుళ్లపల్లి మండలంలోని 15 గ్రామాలలో, 15 దేవాలయాలలో ప్రతిరోజు ఒక దేవాలయంలో పూజలు చేసి, చివరికి మెట్టుపల్లి గ్రామానికి తీసుకువచ్చి, కలశంను ధర్మ సంస్థాపనార్థం రామచంద్ర మూర్తికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి 70వ జన్మదినం సందర్భంగా శ్రీరామచంద్రమూర్తికి..గ్రామానికి ఇచ్చినటువంటి 1008 కలశాలతో అభిషేకం చేస్తారన్నారు. మనం అభిషేకం చేసిన భావనతో ఎంపిక చేసినటువంటి మండలంలోని 15 గ్రామాల ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ చైర్మన్ లు, గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. రెండవ రోజు పూజ మొట్లపల్లి అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# రాజపేటలో జనరల్ బాడీ సమావేశం



రాజాపేట జూలై 29
రాజపేటలో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది.క్లస్టర్ మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి దేవ్ సింగ్ అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన కే. నాగవేణి బుధవారం మండల సర్వసభ్య సమావేశము జరిగింది. మండలశీలోని గ్రామ సర్పంచ్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు వివిధ స్థాయిల ఉద్యోగులు అందరు కూడా పాల్గొని వారి శాఖలపై చర్చించారు. ఈ విషయంలో డి ఆర్ డి ఓ సర్పంచ్ లకు జిల్లా స్థాయిలోని వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. మండల ప్రత్యేక అధికారి దేవి సింగ్ సమావేశమును పూర్తిస్థాయిలో వివిధ శాఖల అధికారులతో చర్చించి మండల అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎక్కువగా ఉండాలని బాధ్యతగా పనిచేయాలని గ్రామసభలకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల సిబ్బంది, ఎంపీ ఓ ఆవుల కిషన్, పర్యవేక్షకులు అల్లం ఇన్నారెడ్డి లు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయకపోతే కాక్రోచ్ లతో కలిసి ఉద్యమిస్తాం

- **ఫీజుల బకాయిలు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వానికి పట్టిన గతే రాష్ట్ర ప్రభుత్వానికి పడుతుంది**
- **విద్యారంగ పరిరక్షణ కోసం ఆగస్టు నెలలో బీసీ విద్యార్థుల మిలియన్ మార్చ్ నిర్వహిస్తాం**
- **బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి**



మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 29 (పీపుల్స్ న్యూస్)
దేశంలో జెన్ జీ ఉద్యమం ముగిసిపోలేదని, అవినీతి, బంధు ప్రీతి, వారసత్వ రాజకీయాలు, ధన రాజకీయాలు ఉన్నంతవరకు వివిధ రూపాల్లో, వివిధ రకాలుగా జెన్ జీ ఉద్యమం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన కాక్రోచ్ ఉద్యమంపై మీడియాతో మాట్లాడారు. విద్యార్థులను, నిరుద్యోగులను, యువశక్తిని ఢిల్లీ పాలకులు తక్కువ అంచనా వేశారని, విద్య వ్యవస్థను సర్వనాశనం చేసి, అవినీతి, బంధుప్రీతి, కుల ప్రీతితో స్కాం లు చేస్తూ, పేపర్ల లీకులు చేస్తూ..లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని, దాని ఫలితంగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. జెన్ జీ ఉద్యమం నేపాల్, బంగ్లాదేశ్ లో ప్రారంభం కాగానే భారతదేశంలో కూడా మొదలవుతుందని తాము అప్పుడే చెప్పామని, కానీ నియంతగా వ్యవహరించే ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు భారతదేశంలో కాక్రోచ్ ల రూపంలో మొదలైన జెన్ జీ ఉద్యమం రేపు భవిష్యత్తులో అన్ని రాష్ట్రాల్లో మొదలవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం, ఫీజు రీయింబర్స్మెంట్ అమలు కాకపోవడం, ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యజమాన్యాల వేధింపులకు ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం, ఉన్నత విద్యకు బడుగు వర్గాల విద్యార్థులను దూరం చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండడంతో రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువకులు రగిలిపోతున్నారని, విద్య వ్యవస్థను కాపాడుకోవడం కోసం ఢిల్లీలో కాక్రోజ్ ఉద్యమ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టులో విస్ఫోటనంలా ఉద్యమించడం ఖాయమన్నారు. ఆగస్టు 15 నాటికి ఫీజుల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో వేలాదిమంది విద్యార్థులతో చలో హైదరాబాద్ నిర్వహించి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు మరో మిలియన్ మార్చ్ చేపడుతామని వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# రాజపేట మండలానికి ఆదర్శవంతంగా కాల్వపల్లి

రాజాపేట జూలై 29
రాజాపేట మండలం కాల్వపల్లి సర్పంచ్ ఇంజ లక్ష్మీ ఆధ్వర్యంలో రాజపేట మండలంలో అభివృద్ధిలో కాల్వపల్లి గ్రామం ముందుండే కార్యక్రమాలు వేగంగా నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో కాల్వపల్లి లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు , సిసి రోడ్స్ ,అండర్ డ్రైనేజ్, ఎస్సీ కమిటీ హాల్, మహిళా సంఘం బిల్డింగ్, ప్రాథమిక వ్యవసాయ ప్రైమరీ కేంద్రం కాల్వపల్లి, ఇంకుడు గుంతల




నిర్మాణం, శుక్రవారం కూరగాయల మార్కెట్, డస్ట్ బిన్స్ ,లాంటి ఎన్నో పథకాలు కాల్వపల్లి గ్రామంలో జరుగుతున్నాయి. గ్రామ ప్రజల సహకారంతో పాలకవర్గ మద్దతుతో కాల్వపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా సర్పంచ్ ఇంజ లక్ష్మి తో పాటు అయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్ కృషి చేస్తున్నారు.

గురువారం,
జూలై 30, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# గురువుల సేవలు భావితరాలకు దిక్సూచి: మల్కాజిగిరి సీపీ బి. సుమతి.




**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్)**
గురు పూర్ణిమ మహోత్సవం--2026 సందర్భంగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ హై స్కూల్‌లో నిర్వహించిన గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై గురువుల సేవలను కొనియాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక, విద్యా విలువలను ప్రతిబింబించేలా సాగింది. ఈ సందర్భంగా సీపీ బి. సుమతి మాట్లాడుతూ, ఒక వ్యక్తి జీవితానికి పునాది వేసేది గురువేనని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యను అందించడమే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని విద్యార్థుల్లో పెంపొందించే బాధ్యతను గురువులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. సమాజ నిర్మాణంలో గురువుల సేవలు చిరస్మరణీయమని, ప్రతి విద్యార్థి తన గురువును గౌరవించడం జీవితంలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు చదువుతో పాటు డిజిటల్ ప్రపంచాన్ని కూడా సమర్థంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ వంటి సాంకేతిక వనరులను విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు మాత్రమే వినియోగించాలని, వాటికి బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుతమైన, చట్టాలను గౌరవించే ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గురు పూర్ణిమ సందర్భంగా గురువులకు కృతజ్ఞతలు తెలియజేసిన సీపీ, వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వం విద్యార్థుల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. గురువులు చూపిన మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం సీపీ బి. సుమతిని ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని గురు పూర్ణిమ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు.

# మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

**-ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ దంపతులు**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 29 (పీపుల్స్ న్యూస్)**
మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ కొనసాగుతుందని, మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి–రమేష్ దంపతులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి–రమేష్ దంపతులు మొక్కలను నాటి, ఇంటింటికి 5 మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. చెట్లను నరికి వేయడం వలన వాతావరణంలో కాలుష్యం పెరిగి ఓజోన్ పొర దెబ్బతింటుందని, దీంతో అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమిపై పడి, మానవ మనుగడ కొనసాగించడం కష్టంగా మారుతుందన్నారు. భూమిపై ఉండే జీవరాసులు సైతం మనుగడ కొనసాగించడం కష్టంగా ఉంటుందని, మొక్కలను నాటడం ద్వారా వాతావరణంలో కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్..మైత్రేయ బుద్ధ విహార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా బుద్ధిస్ట సొసైటీ ఆఫ్ ఇండియా (BSI) సభ్యులు

**ఖమ్మం/జులై29/(పీపుల్స్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మైత్రివనం బౌద్ధారామం ప్రారంభోత్సవం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యుల చేత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి అధిక సంఖ్యలో బౌద్ధ భిక్షువులు, బౌద్ధ అనుచరులు, బౌద్ధ ధర్మాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (దీూ×) ఖమ్మం జిల్లా శాఖ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద బౌద్ధ స్తూపం తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న బౌద్ధ క్షేత్రానికి చారిత్రక ప్రాధాన్యం ఉందని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో బౌద్ధ ధర్మం విస్తృతంగా విరాజిల్లిందని, ఆ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బౌద్ధ ధర్మ ప్రచారం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీూ× ఖమ్మం జిల్లా అధ్యక్షులు అషఫ్ అలీ (అలైలామా), మట్టే గురుమూర్తి, డా. పత్తిపాటి వెంకటేశ్వరరావు, హెచ్. బసవయ్య, కట్టెకోల వెంకటేశ్వర్లు, నెహ్రూ గౌడ్, విజయ్ కుమార్, జానీ, సుధారాణి, ఎం. రాణి, కర్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మైత్రేయ బుద్ధ విహార్ ప్రారంభోత్సవం బౌద్ధ ధర్మ ప్రచారం, శాంతి, మానవతా విలువల వ్యాప్తికి మరింత ఊతమిస్తుందని దీూ× ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# తక్కువ ధరకే లభించే విదేశీ బంగారం ఆశ చూపి రూ. 2 కోట్లు మోసగించిన అంతర్రాష్ట్ర నేరస్థుడి అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్) :**
తక్కువ ధరకే విదేశీ బంగారం ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజలకు ఆశ చూపి, కోట్ల రూపాయల సొమ్మును కాజేసిన అంతర్రాష్ట్ర నేరస్థుడిని హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాల ప్రకారం....... మహబూబ్ నగర్ జిల్లా, కోయిల్ కొండ మండలం, అయ్యవారిపల్లి కి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి కి విదేశీ బంగారం వ్యాపారులతో పరిచయాలు ఉన్నాయని, దుబాయ్ , శ్రీలంకల నుండి ముంబై మార్గం ద్వారా అతి తక్కువ ధరకే విదేశీ బంగారం తెప్పించి ఇస్తానని బాధితులను నమ్మించేవాడు. దీని కోసం రవాణాకు సిద్ధంగా ఉన్న బంగారు బిస్కెట్ల వీడియోలను వాట్సాప్ ద్వారా పంపి బాధితులకు నమ్మకం కలిగించేవాడు. అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపి బాధితుడి వద్ద నుండి సుమారు రూ. 2 కోట్ల రూపాయలు కాజేసాడు. ఇదే పద్ధతిలో ఇతరుల నుండి కూడా భారీగా నగదు వసూలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. సనత్ నగర్‌కు చెందిన రాకేష్ బలరాం గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ నెల మొదటి వారంలో హైదరాబాద్ సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అడిషనల్ సీపీ (క్రైమ్స్) ఎం. శ్రీనివాస్ పర్యవేక్షణలో, సీసీఎస్ డిసిపి ఎస్. చైతన్య కుమార్ మార్గదర్శకత్వంలో ఏసీపీ మల్లికార్జున చౌదరి సూచనల మేరకు ఎస్ఐ గోపి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించారు. ఆధారాలు సేకరించిన అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసి, 12వ అదనపు చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా కోర్టు అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. నిందితుడిపై గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కిడ్నాప్, నమ్మకద్రోహం, ఆర్థిక మోసాలు, బెదిరింపులకు సంబంధించి ఆరు తీవ్రమైన కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. గత కేసుల్లో చాలా వరకు చార్జిషీట్లు కూడా దాఖలయ్యాయి. నిందితుడి నేర చరిత్రను పరిగణనలోకి తీసుకుని, సీసీఎస్‌లో నమోదైన ఈ కేసును 'వ్యవస్థీకృత నేరం గా పరిగణించి కేసు నమోదు చేశారు.

# ప్రతి పేద కుటుంబంకు ఇందిరమ్మ ప్రభుత్వం పూర్తి భరోసా.

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఎల్‌నినో ప్రభావం పై శాస్త్రవేత్తల సలహాల, సూచనలు రైతులు పాటించాలి
- తిరుమలాయపాలెం మండలంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి







**ఖమ్మం/జూలై29/(పీపుల్స్ న్యూస్)**
ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాపాయిగూడెం గ్రామం లో రూ. 2 కోట్ల 40లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం -వరంగల్ ఆర్‌డబీ రోడ్ నుండి తెట్టెలపాడు మీదుగా పాపాయిగూడెం వరకు చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు, అనంతరం జూపెడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి ఆర్టీసీ బస్ షెల్టర్ ను అలాగే గ్రామంలో నిర్మాణ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లలను మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్) :**
ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బుధవారం ఉదయం చర్లపల్లి బీపీసీఎల్ వద్ద భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీసీఎల్ కీలక సంస్థాపన ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యం, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ప్రజల భద్రతే లక్ష్యంగా కీలక ప్రాంతాలు, కీలక సంస్థాపనల వద్ద నిరంతరం అప్రమత్తంగా భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేస్తూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉంది.



# నీటి నిల్వ సమస్య పరిష్కారం



**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్) :**
ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగిచర్ల సవేరా ఏజెన్సీ సమీపంలోని నీటిమునిగే ప్రాంతంలో వర్షపు నీటి పనులు, రూట్ క్లీనింగ్ చేపట్టారు. ఆల్వాల్ టైమ్స్ ఆసుపత్రి వద్ద ఏర్పడిన నీటి నిల్వ సమస్యను హైడ్రా అత్యవసర బృందం, తిరుమలగిరి అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించారు.



# నీటి నిల్వ ప్రాంతంలో కూలిన మ్యాన్‌హోల్ పరిశీలన..

**పునర్నిర్మాణ పనులు వేగవంతం.**





**కూకట్ పల్లి : జూలై 29 (పీపుల్స్ న్యూస్)**
వర్షాల కారణంగా నీరు నిలిచిపోయినట్లు గుర్తించిన ప్రాంతంలో కూలిపోయిన మ్యాన్‌హోల్‌ను ఎవీజీబూదీ అధికారులు మంగళవారం పరిశీలించారు. డి ఓ పి నారాయణ, జనరల్ మేనేజర్ హరి శంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యగా మ్యాన్‌హోల్ పరిసర ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దెబ్బతిన్న మ్యాన్‌హోల్ పునర్నిర్మాణ పనులను అత్యవసర ప్రాతిపదికన ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. పనులు వేగంగా పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతంలో సాధారణ పరిస్థితులు పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు తమ శాఖపరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజల క్షేమం కోసం తాము కట్టుబడి ఉన్నామన్నారు.
ఈ కార్యక్రమంలో మేనేజర్ జాకీ, మేనేజర్ వినయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డిని పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్






**హైదరాబాద్, జూలై 29**
ఈ రోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఈరోజు షాబాద్‌లోని వారి నివాసానికి కాంగ్రెస్ నాయకులతో వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృ వియోగంతో తీవ్ర విషాదంలో ఉన్న పట్నం నరేందర్ రెడ్డిని, వారి సోదరుడు మహేందర్ రెడ్డిని ఓదార్చడం జరిగింది. ఈ సందర్భంగా రుక్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఓల్డ్ నల్లకుంట ఆర్‌టీసీ కళాభవన్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన








**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్): ?**
ఓల్డ్ నల్లకుంటలోని ఆర్‌టీసీ కళాభవన్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్/ హెచ్-న్యూ/ హెచ్-ఫాస్ట్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ముఖ్య అతిథిగా హాజరై నారాయణగూడ జోన్‌కు చెందిన శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడటం వల్ల కలిగే ప్రమాదాలను విద్యార్థులకు సుదీర్ఘంగా వివరించారు. మత్తుపదార్థాల వినియోగం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ఎలా నాశనం చేస్తుందో, వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపుతుందో స్పష్టం చేశారు. ఇది విద్యార్థుల విద్యాభ్యాసానికి, భవిష్యత్తు వృత్తిపరమైన ఎదుగుదలకు తీవ్ర ఆటంకంగా మారడమే కాకుండా చట్టప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలకు గురిచేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తోటివారి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని మరియు మత్తుపదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే లేదా వాటిలో పాల్గొనే వ్యక్తులతో సావాసం చేయకూడదని ఆయన సూచించారు. మత్తుపదార్థాలు లేని ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల డీన్ శివకుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ చేపట్టిన ఈ విశేష చొరవను అభినందించారు. విద్యార్థులు సరైన అవగాహనతో బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడానికి, మాదకద్రవ్యాల వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలను గ్రహించడానికి , ఆరోగ్యకరమైన, మత్తు రహిత జీవితాన్ని అలవర్చుకోవడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని మత్తుపదార్థాలు లేని "డ్రగ్ ఫ్రీ సిటీ"గా తీర్చిదిద్దడానికి , యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడేందుకు నగరంలోని వివిధ విద్యాసంస్థల్లో నిరంతరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. సుమారు 1,200 మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో హెచ్-న్యూ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. బాల్ స్వామి, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ (ఆర్. ఐ) పి. శ్రీధర్ తో పాటు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ౹ చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ లో గురు పౌర్ణమి పర్వదిన సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని పూజలు ఎమ్మెల్యే మల్లారెడ్డి






**మేడ్చల్, జూలై 29, :** సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ మేడ్చల్ సర్కిల్ మేడ్చల్ పట్టణంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం సాయిబాబా దేవాలయంలో నిర్వహిస్తున్న గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్య చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. సాయి బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురవాలని బాబానీ వెడుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో నాయకులు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు చీర్ల దయానంద్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అకిటి నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, నాయకులు మెరుగు మోహన్ రెడ్డి, నాగరాజు ముదిరాజ్, శానాల విష్ణుచారి, ఆర్. మల్లికార్జున స్వామి, చంద్రశేఖర్, నర్సింగ్ గౌడ్, రఘు, అవుతార్, చిన్న, నవీన్ యాదవ్, రఘుపతి రెడ్డి, వై. శారద, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సీఓడీ పైప్‌లైన్ పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్








**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 29 (పీపుల్స్ న్యూస్) :**
వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సూచించారు. ఈ సందర్భంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కంచెరువు వాటర్‌లాగింగ్ పాయింట్, సిటీ వైన్స్ వాటర్‌లాగింగ్ ప్రాంతాన్ని, అలాగే మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ పైప్‌లైన్ పనుల పురోగతిని సీపీ సంబంధిత సివిక్ బాడీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటర్‌లాగింగ్ సమస్యకు కారణమవుతున్న అంశాలను అధికారులు వివరించగా, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని సీపీ సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం ద్వారా ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. సీఓడీ పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనుల జరుగుతున్న ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించడంతో పాటు, అవసరమైన ట్రాఫిక్ మళ్లింపులపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, తో పాటు సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సన్‌ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సీఎం సి డిప్యూటీ కమిషనర్, ఏఈ/ఏఈఈ అధికారులు, హైడ్రా సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని‾చాశ్రీజూష్ట్రు ఎబంఎుఖఅం అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట!

ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్‌లో ఆఫ్-రోడ్ రేసింగ్‌పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం!

ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఢ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఖు ూఅవ ఖీునివ ఘుఏవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.

అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీఖీ250= వీశీశీ3-ఒజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

## గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

## దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

## కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

## గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంవారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

## దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

## గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

## పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

## ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# కాశీ నుంచి వ్యాస మహర్షిని ఎందుకు బహిష్కరించారు? దీని వెనుక ఉన్న ఆసక్తికరమైన పురాణగాథ ఇదే!



హిందువుల మోక్ష భూమి కాశీ పట్టణంతో ముడిపడిన పురాణ గాథలు ఎన్నో ఉన్నాయి. జీవితమంతా ఎలా గడిచినా చివరి దశలో కాశీలోని మరణించాలని తపించే వారు ఎందరో ఉన్నారు. ఒక్కసారి కాశీపురిలో అడుగుపెట్టినవారికి ఇక అక్కడ నుంచి తిరిగి రావాలని అనిపించదు. కాశీలో గడిపే ప్రతి నిమిషం అమూల్యమైనది. ప్రతి రోజు విలువైనది. కానీ వ్యాస మహర్షి ఒకసారి తన తొందరపాటుతో, అహంకారంతో కాశీ పట్టణాన్ని శపించబోయి కాశీ నుంచి బహిష్కరణకు గురయ్యాడు. కాశీకి దూరంగా ఉండలేక గంగానదికి ఆవల తీరాన మరో విశ్వనాథుణ్ణి ప్రతిష్ఠించి సేవించుకున్నాడు. వ్యాసకాశీగా ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర ప్రదేశం వెనుక ఉన్న పురాణగాథ గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**వ్యాస కాశీ ఎక్కడుంది?**

ఉత్తర్?ప్రదేశ్?లోని వారణాసి నగరంలోని గంగానదికి తూర్పు ఒడ్డున, పవిత్ర దశ్వామేధ ఘాట్‌కు సుమారు 7 కిలోమీటర్ల దూరంలో రామ్‌నగర్ కోట ప్రాంగణంలో వెలసి ఉంది. శ్రీనాథుడు రచించిన కాశీఖండం ప్రకారం కాశీ యాత్రకు వెళ్లినవారు వ్యాసకాశీలోని ప్రసిద్ధమైన వ్యాసేశ్వర ఆలయాన్ని కూడా దర్శిస్తేనే వారి యాత్ర పరిపూర్ణం అవుతుందని విశ్వాసం. అసలు వ్యాసకాశీ ఎందుకు ఏర్పడింది? దీని వెనుక ఉన్న పురాణగాథ ఏంటో ఇప్పుడు చూద్దాం.

**కాశీలో అన్నం దొరకని వ్యాసుడు**

ఒకసారి వేద వ్యాసుడు తన శిష్యులతో కలిసి కాశీ నగరానికి వెళ్లి, అక్కడ ఆశ్రమాన్ని నిర్మించుకుని తపస్సు చేయడం మొదలుపెట్టాడు. సన్యాసాశ్రమం నియమాల ప్రకారం, వ్యాస మహర్షి కూడా ప్రతిరోజు వేకువఝామునే గంగా స్నానం చేసేవాడు. అగ్నికార్యం, అనుష్ఠానం పూర్తి చేసుకుని మధ్యాహ్నం సమయంలో తన శిష్యులతో కలిసి భిక్షాటనకు వెళ్లి లభించిన ఆహారంతోనే కడుపు నింపుకునేవాడు. కాశీలో ఏనాడూ వ్యాస మహర్షికి భిక్షకు లోటుండేది కాదు.

**వ్యాసుని పరీక్షించదలచిన శివుడు**

ఒకసారి విశ్వేశరునికి వ్యాసుని పరీక్షించాలనిపించింది. అప్పుడు విశ్వనాథుడు "వ్యాసుని అంతరంగం ఏమిటో తెలుసుకుందాం. అతనికి అతని శిష్యులకు బిక్ష లభించకుండా చేయండి" అని విశాలాక్షితో చెబుతాడు. ఆమె అందుకు సరేనని అంటుంది. మరునాడు వ్యాస మహర్షి, తన శిష్యగణంతో కలిసి ఎన్ని ఇళ్లు తిరిగినా భిక్ష లభించలేదు. "భవతి భిక్షాందేహి" అంటూ ఇల్లిల్లూ తిరిగినా పిడికెడు మెతుకులు దొరకలేదు. ఇలా వరుసగా ఏడు రోజులు వ్యాసునికి, అతని శిష్యులకు భిక్ష లభించలేదు. ఆకలితో కడుపు నకనక లాడిపోతోంది.

**వ్యాసుని ఆగ్రహం**

ఎంత ప్రయత్నించినా భిక్ష లభించక పోవడం వ్యాసునికి ఆశ్చర్యం కలిగించింది. సాక్షాత్తు ఆ విశ్వనాథుడు, అన్నపూర్ణగా విశాలాక్షి కొలువై ఉన్న కాశీలో ప్రతి ఇల్లాలు అన్నపూర్ణాదేవి అంటారు కదా! మరి తనకు అన్నం దొరకక పోవడం ఏంటని విస్తుపోయాడు. ఆఖరి ప్రయత్నంగా ఎనిమిదో రోజు వ్యాసుడు అతని శిష్యులు సంధ్యావందనాది కార్యక్రమాలు పూర్తి చేసుకుని, కాశీలో కొలువైన సకల దేవతలకు నమస్కరించుకుని నీరసంగానే భిక్షకు బయల్దేరారు. ఆరోజు కూడా గత ఏడు రోజుల మాదిరిగానే ఎక్కడా భిక్ష దొరకలేదు.

**కాశీని శపించబోయిన వ్యాసుడు**

పరమ పవిత్రమైన కాశీలో తనంతటి మహర్షికి పిడికెడు అన్నం దొరకకపోవడంతో వ్యాసుడు ఆగ్రహం చెందాడు. ఆకలి బాధతో విచక్షణ నశించింది. యుక్తాయుక్తాలు మరచి ఉక్రోషంతో, పట్టరాని ఆగ్రహంతో చేతిలోని భిక్షా పాత్రను కాశీ నడి వీధిలో నేలకేసి కొట్టాడు. తన కమండలం నుంచి పవిత్ర జలాన్ని చేతిలోకి తీసుకుని 'కాశీలో మూడు తరాల వరకు విద్య, భక్తి, ధనం లేకుండా పోవాలని' శపించబోయాడు. కానీ నీరసంతో ఒణుకుతున్న చేయి కమండలంలోని జలాన్ని అందుకోలేక పోయింది.

**అన్నపూర్ణాదేవి ప్రత్యక్షం**

ఆ సమయంలో అకస్మాత్తుగా ఒక ఇంటి తలుపులు తెరుచుకున్నాయి. సర్వాభరణ భూషితురాలైన ఒక నడివయసు స్త్రీ ఆ ఇంటి నుంచి బయటకు వచ్చింది. ముత్తైదువులకు ఉండాల్సిన శుభ లక్షణాలతో కళకళలాడుతున్న ఆ తల్లి వ్యాసునితో "ఓ బ్రాహ్మణుడా! ఏమిటీ అఘాయిత్యం! ఆగ్రహంతో ఒళ్లు మరచిన నీవు ఏం చేస్తున్నావో అర్థమవుతోందా! శాంతించి లోపలకు రా! అంటూ వ్యాసుని అతని శిష్యగణాన్ని లోపలకు ఆహ్వానించింది. ఒక్కసారిగా తెప్పరిల్లిన వ్యాసుడు అప్రయత్నంగానే ఆ తల్లికి నమస్కరించాడు.

**వ్యాసుని మందలించిన ముత్తైదువు**

వ్యాసునితో ఆ తల్లి 'ఓ మహర్షి! బిక్ష దొరకనంత మాత్రాన కాశీని శపించబోవడం నీకు తగునా! ఇది నీకు ఆ విశ్వనాథుడు పెట్టిన పరీక్ష! నీవంటి మహర్షులు చేయవలసిన పనేనా ఇది! నువ్వు నీ శిష్యగణం గంగాతీరానికి వెళ్లి స్నానసంధ్యాదులు ముగించుకుని రండి. భోజనం చేద్దురు గాని! అని సున్నితంగా మందలించింది.

**షడ్రసోపేతమైన భోజనం**

అనంతరం వ్యాసుడు అతని శిష్యులు గంగాతీరానికి వెళ్లి స్నానసంధ్యాదులు ముగించుకుని రాగానే వారికి శాస్త్రోక్తంగా అవపోశనం వేసి భోజనం వడ్డించింది. షడ్రసోపేతమైన ఆ భోజనాన్ని అందరూ తృప్తిగా ఆరగించారు.

**శివపార్వతుల ప్రత్యక్షం**

వ్యాస మహర్షి అతని శిష్యగణం భోజనం చేసి విశ్రమిస్తుండగా అకస్మాత్తుగా శివపార్వతులు ప్రత్యక్షమయ్యారు. జగన్మాత ప్రశాంత వదనంతో ఉన్నప్పటికీ భోళా శంకరుడు మాత్రం వ్యాసుని కోపంగా చూస్తూ 'ఎందరికో మోక్షాన్ని ప్రసాదించే కాశీ పట్టణాన్ని శపించేటంత గొప్పవాడివా నువ్వు? ఇక నువ్వు కాశీలో అడుగు పెట్టడానికి వీల్లేదు. నువ్వు నీ శిష్యులు వెంటనే కాశీని విడిచి వెళ్లండి' అని శివుడు ఆగ్రహంగా పలికాడు.

**వ్యాసుని పశ్చాత్తాపం**

చేసిన తప్పుకు పశ్చాత్తాపంతో వ్యాసుడు పరమేశ్వరుని శరణు వేడుతాడు. కరుణించిన ఆ భోళా శంకరుడు వ్యాసుడి పట్ల ప్రసన్నుడై, వ్యాసుని కాశీలోకి అనుమతించకపోయినా, ప్రతి నెలా వచ్చే శుక్ల పక్ష అష్టమి, చతుర్దశి

# పార్టీ నియమాలను అనుసరించాలి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక**





**విజయనగరం, జులై 29** తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కూడా పార్టీ నియమాలను అనుసరించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. విజయనగరంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు బుధవారం గజపతినగరం నియోజకవర్గ బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు 50 కుటుంబాల వారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు వలవల బాబ్జి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరు నిబద్ధత పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ నాయకుల సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. వైసీపీ సీనియర్ నాయకులు కోరాడ సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ పల్లి సత్యం వారి అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండల రావు గారు, టిడిపి మండల ప్రెసిడెంట్ రాపాక అచ్చం నాయుడు, మాజీ సర్పంచ్ కర్రోతు , టిడిపి గ్రామ ప్రెసిడెంట్ పెన్నింటి తవుడు తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు గారినీ కలసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, జులై 29,**
గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు గారిని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు గవర్నర్ బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అరగంటకు పైగా ఇష్టాగోష్టి నిర్వహించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన, మీరు పునాది వేసిన భోగాపురం ఎయిర్పోర్ట్ తమరి కల మరో రెండు రోజులలో సాకారం కావడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విమానయాన రంగంలో జిఎంఆర్ సంస్థకు మంచి అనుభవం ఉందని, త్వరితగతిన పూర్తి చేసిన జిఎంఆర్ సంస్థకు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు గారు అభినందనలు తెలిపారు. విమానాశ్రయానికిప్రభుత్వం అల్లూరి సీతారామరాజు నామకరణం చేయటం శుభ పరిణామం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రారంభించడం బాగున్నదన్నారుపరిశ్రమలు, రవాణా వ్యవస్థ బాగుంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని గవర్నర్ సూచించారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లూరు హైవే జంక్షన్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రుల బృందం

**విజయనగరం, జులై 29,**
ప్రధాని నరేంద్ర మోడీ గారి సభ సమావేశానికి వచ్చి తిరిగి వెళ్లే ప్రజానీకానికి భోజనాలు ఏర్పాటు చేయడం కోసం చెల్లూరు హైవే జంక్షన్ ప్రాంతాన్ని బుధవారం సాయంత్రం మంత్రులు బృందం పరిశీలించారు. మంత్రులు అచ్చం నాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి, దామచర్ల సత్య, బీద రవిచంద్ర, కిలారు రాజేష్, కోటంరెడ్డి గిరిధర్ గార్లు కలిసి హైవే జంక్షన్ ప్రాంతాలను పరిశీలించారు. జంక్షన్ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో ఎక్కువ మంది ప్రజలు భోజనాలు చేసేందుకు వీలు కల్పించి తగిన ఏర్పాట్లు చేయటానికి పరిశీలన జరిపినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 20 వేల మంది భోజనాలు చేయటానికి వీలు పడుతుందనే అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రుల బృందం, అధికారులు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

# మాదాపూర్ లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సైబరాబాద్ సీపీ









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జులై 29 (పీపుల్స్ న్యూస్) :** ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. బుధవారం మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ట్రాఫిక్ నిర్వహణ విధానం, పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, అధికారులకు సూచించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి, వాహనదారులు , పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్టేషన్‌లలో మౌలిక వసతులను సక్రమంగా నిర్వహిస్తూ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, సిబ్బంది సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ను కూడా సందర్శించిన సీపీ, ట్రాఫిక్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణ విధానాన్ని సమీక్షించారు. విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రజా సేవా దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా వాహనదారులు, ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని, చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూనే ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి చర్యలో వృత్తిపరమైన నడవడి, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ట్రాఫిక్--× డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దూలపల్లిలో 60 గజాల రోడ్డు స్థలంపై వివాదం.


B/2006/06
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
ఇంటి స్థలం పట్టా ధృవపత్రం

**కుత్బుల్లాపూర్ , జులై 29 (పీపుల్స్ న్యూస్) :** దూలపల్లి స్పీకర్ సెషన్ కాలనీలోని 60 గజాల రోడ్డు స్థలానికి సంబంధించి వివాదం నెలకొంది. రోడ్డు స్థలంగా ఉన్న భూమికి పన్నులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.... సంబంధిత స్థలంలో ఎలాంటి నిర్మాణం లేకపోయినా పన్నులు చెల్లిస్తున్నట్లు రికార్డులు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏ ఆధారాలతో పన్నులు స్వీకరిస్తున్నారు? సంబంధిత పత్రాల చెల్లుబాటు ఏమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా, నకిలీ పట్టాల పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు స్థలానికి సంబంధించిన రికార్డులు, పన్నుల వివరాలు, పట్టాల చెల్లుబాటుపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నకిలీ పత్రాలు లేదా అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు స్థలాన్ని పరిరక్షించాలని వారు కోరుతున్నారు.

# విత్తనం నాటిన ప్రతి రైతుకు ఫసల్ బీమా..!

**- రైతుల ఆర్థిక భద్రతకు పథకంలో 100 శాతం నమోదు అవసరం..**
**- ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలి**
**- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందంజలో నిలపాలి**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్‌టీఆర్ జిల్లా --విజయవాడతేదీ: జులై 29, 2026**
జిల్లాలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, ప్రజారోగ్యం, వరదల నివారణ, రెవెన్యూ సేవలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జిల్లాస్థాయి అధికారులతో కలసి కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద విత్తనం నాటిన ప్రతి రైతును తప్పనిసరిగా పంటల బీమా పరిధిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లాలో 100 శాతం నమోదు లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పంట మార్పిడి (క్రాప్ డైవర్సిఫికేషన్)పై ప్రతి మండల వ్యవసాయ అధికారి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఇప్పటి వరకు ఎంతమంది రైతులు ఎంత విస్తీర్ణంలో పంట మార్పిడి చేపట్టారో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత, పంపిణీపై ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ కనీసం రెండు నుంచి మూడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. రైతులకు సమస్యలు ఎదురైతే కలెక్టరేట్ యూనిఫైడ్ కాల్ సెంటర్ (91549 70454)ను సంప్రదించే విధంగా అన్ని ఎరువుల దుకాణాల వద్ద హెల్ప్‌లైన్ నంబర్‌ను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. వర్షాలు ఆలస్యమైన పరిస్థితుల్లో సీడ్ పెల్లెటింగ్‌ను ప్రతి రైతుకు విస్తృతంగా అమలు చేయాలని, ఇది కేవలం ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే కాకుండా అందరికీ వర్తించే సాంకేతిక విధానమని వివరించారు. సీడ్ పెల్లెటింగ్ వల్ల మొలక శాతం మెరుగుపడటంతో పాటు తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో కూడా త్తనం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. రైతులకు అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు.హరిత విస్తీర్ణంపై దృష్టిపెట్టండి: నెట్ జీరో' లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మొదట సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు, హాస్టళ్లలో ప్రారంభించి అనంతరం అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు విస్తరించాలని సూచించారు. గ్రామపంచాయతీలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న స్థలాలను హరితవనాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం మొత్తం ఒకే బృందంలా పనిచేయాలని, అధికారులు తమ శాఖలకే పరిమితం కాకుండా జిల్లా అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధత, 22ఏ దరఖాస్తుల పరిష్కారం తదితరాల పైనా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.

# ఫుట్‌పాత్‌లు, రహదారులపై ఉన్న అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డిసిపి-XXX (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) రాహుల్ హెగ్డే బి.కె**





**హైదరాబాద్ కమిషనరేట్ ,క్రైమ్ బ్యూరో జులై 29 (పీపుల్స్ న్యూస్) :**
ఫుట్‌పాత్‌లు, రహదారులపై ఉన్న అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డిసిపి-××× (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) రాహుల్ హెగ్డే బి.కె అన్నారు. బుధవారం చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ జోన్ ఎసిపి (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణను మరింత వేగవంతం చేయడానికి , ప్రజల భద్రతను మెరుగుపరచడానికి డిసిపి చాంద్రాయణగుట్ట జోన్ ఎసిపి అన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పగటిపూట 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు 'రోప్' ( ఆటంకపరిచే పార్కింగ్‌లు, ఆక్రమణల తొలగింపు) ఆపరేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ముమ్మరం చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా అనధికార పార్కింగ్‌లను వెంటనే తొలగించాలన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, ట్రాఫిక్ స్తంభించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రాత్రివేళల్లో ప్రయాణికుల భద్రత కోసం 'నైట్ రోడ్ సేఫ్టీ స్క్వాడ్'ను మరింత పటిష్ఠం చేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తనను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ట్రాఫిక్-×××) టి. రామ్ దాస్ తేజ, చాంద్రాయణగుట్ట జోన్ ట్రాఫిక్ ఎసిపి వి. చంద్రకుమార్, మలక్‌పేట్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

గురువారం,
జూలై 30, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# శాస్త్రోక్తంగా జీయంగార్ల చాతుర్మాస దీక్ష సంకల్పం





**తిరుమల జూలై 29 :** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం ఉదయం శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారి చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రీ వైష్ణవ సంప్రదాయకర్త శ్రీ రామానుజాచార్యుల పారంపర్యంలో చాతుర్మాస దీక్ష విశేషమైంది. ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి రోజున మేల్కొంటారని ప్రాశస్త్యం.కావున ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారు. చాతుర్మాస వ్రతం ప్రాచీనకాలం నుండి ఆచరణలో ఉన్నట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది.ముందుగా శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి మఠంలో కలశ స్థాపన, కలశ పూజ,విష్వక్సేనా రాధన, మేదినిపూజ, మృత్సంగ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.తరువాత సేకరించిన పుట్ట మన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అనంతరం శ్రీ పెద్దజీయంగారు తిరుమల బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కనగల జీయ్యంగారి మఠం వద్ద నుండి శ్రీ చిన్నజీయంగారు మరియు ఇతర శిష్యబృందంతో బయల్దేరారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ స్వామి పుష్కరిణి, శ్రీ వరాహస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాలతో శ్రీవారి ఆలయానికి విచ్చేశారు.శ్రీవారి ఆలయ మహద్వారం చెంత టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, ఇతర ఆలయ అధికారులతో కలిసి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీ జీయంగార్లు శ్రీవారిని దర్శించుకున్న తరువాత శ్రీ పెద్దజీయంగారికి మేల్‌చాట్ వస్త్రాన్ని, శ్రీ చిన్నజీయంగారికి నూలుచాట్ వస్త్రాన్ని బహూకరించారు.అనంతరం శ్రీపెద్దజీయర్ మఠంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి కలిసి ఈవో,బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి,ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం,పేష్కార్ శ్రీ రామ కృష్ణ, నాసన్మానించారు.

# మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**ఆదోని జూలై 29 :** మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం సాయంత్రం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు వారితో మాట్లాడారు.

# నేడు వేములలో పంచాయతీ అభివృద్ధికి దిశానిర్దేశం

**మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి జీపీడీపీపై శిక్షణ**

**వేముల మండలం ఎంపీడీఓ శారదమ్మ ప్రకటన**



**వేముల జూలై 29 :**వేముల మండలంలోని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై నేడు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీఓ శారదమ్మ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ కమిషనర్, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆదేశాల మేరకు వేముల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అనగా నేడు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన, పంచాయతీల పనితీరు మెరుగుదల, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు,జడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు,డిజిటల్ సహాయకులు,ఇంజనీరింగ్ సహాయకులు,ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఒక స్వయం సహాయక సంఘం అనిమేటర్ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అందరూ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని ఎంపీడీవో శారదమ్మ సూచించారు.శిక్షణకు హాజరయ్యే వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు.

# కల్తీ మాంసం విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవు: వేంపల్లె ఈఓ గాండ్ల కవిత



**వేంపల్లె జూలై 29:** వేంపల్లి లో వినియోగదారులకు కల్తీ మాంసం విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గ్రామ పంచాయతీ ఈవో గాండ్ల కవిత మాంసం విక్రయదారులకు హెచ్చరించారు. స్థానిక తిరుమల థియేటర్ వద్ద ఉన్న మటన్ మార్కెట్ లో ఓ వ్యక్తి చనిపోయిన పొట్టేలు మాంసం విక్రయిస్తున్నారని స్థానికులు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య ఆదేశాల మేరకు ఈవో కవిత తమ సిబ్బందిచే సదరు మటన్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. కిలో మాంసం రూ 850 కి విక్రయిస్తూ ప్రజలకు నాసిరకం మాంసం విక్రయించడం అన్యాయ మన్నారు. ఇకపై వినియోగదారులకు గొర్రెలను కానీ చనిపోయిన జీవాల మాంసం విక్రయిస్తే కేసులు తప్పవన్నారు. ఇకపై తరచూ దాడులు నిర్వహిస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది శివరామ్ ప్రసాద్, చాను, రాజుల పవన్ కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్థికాభివృద్ధికి జివిఏ--జిడిడిపిపై సమగ్ర అవగాహన అవసరం: జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

- **స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్యాలకు నాణ్యమైన గణాంకాలే పునాది**
- **మండల స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జివిఏ--జిడిడిపిపై అవగాహన పెంపొందించాలి**
- **శిక్షణలో పాల్గొన్న అధికారులు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించాలి**







**విజయవాడ: జూలై 29,2026.**
జిల్లా ఆర్థికాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థూల విలువ జోడింపు, స్థూల జిల్లా దేశీయోత్పత్తి వంటి ఆర్థిక సూచికలపై ప్రతి శాఖకు సమగ్ర అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పేర్కొన్నారు. విజయవాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణలో జిల్లా ఆర్థికాభివృద్ధి, జివిఏ, జిడిడిపి, రంగాల వారీ ఆర్థిక వృద్ధి, జిల్లా, మండల స్థాయిలో ఆర్థిక గణాంకాల తయారీ, విశ్లేషణ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లైన మండల స్థాయి అధికారులు, సీపీఏపీ యూనిట్, యంగ్ ప్రొఫెషనల్స్‌కు సమగ్ర అవగాహన కల్పించారు. 2025--26 సంవత్సరానికి జిల్లా జిడిడిపి సుమారు రూ.1,05,135 కోట్లుగా నమోదైందని కలెక్టర్ తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రగతిని అంచనా వేయడంలో జివిఏ, జిడిడిపి వంటి ఆర్థిక సూచికలు కీలకమని పేర్కొన్నారు. ప్రతి శాఖ జివిఏ లెక్కింపు విధానాలు, రంగాల వారీ వృద్ధి, గణాంకాల వినియోగంపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. దేశం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవాలంటే నూరు శాతం అక్షరాస్యత సాధించడం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. అక్షరాస్యతతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తే దాదాపు 95 శాతం ప్రజలను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు సంపూర్ణ నైపుణ్యాలను సొంతం చేసుకున్నప్పుడే కుటుంబాలతో పాటు రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తారని తెలిపారు. నైపుణ్య విద్య ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వివరించారు. వ్యవసాయ రంగంలో సంప్రదాయ పంటలతో పాటు విలువ ఆధారిత వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వరి సాగులోని కొంత భూమిని ఉద్యానవన పంటలకు మళ్లించడం ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. విజయవాడ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా సేవారంగంలో సుమారు రూ.150 కోట్ల అదనపు స్థూల విలువ జోడింపును సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధితో సేవారంగం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని సహజ, మానవ వనరులు, భౌగోళిక అనుకూలతలను సమర్థవంతంగా వినియోగించుకొని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయంలో ఉత్పత్తి పెంపుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని, సేవా, పారిశ్రామిక రంగాల విస్తరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం సైద్ధాంతిక అంశాలకు పరిమితం చేయకుండా పరస్పర చర్చలు, ప్రశ్నోత్తరాలు, ఆచరణాత్మక ఉదాహరణలతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను మండల స్థాయి అధికారులు, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డు సిబ్బందికి సమర్థవంతంగా చేరవేయాలని ఆదేశించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి జివిఏ, జీఎన్‌డీపీ, జిడిడిపి, జీఎస్‌డీపీ వంటి ఆర్థిక భావనలపై క్షేత్రస్థాయి వరకు అవగాహన కల్పించాలని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికల అమలులో భాగస్వాములైన ప్రతి స్థాయి అధికారి, సిబ్బందికి ఈ అంశాలపై ప్రాథమిక పరిజ్ఞానం ఉండటం అవసరమని పేర్కొన్నారు. జిల్లా ఆర్థికాభివృద్ధికి సంబంధించిన గణాంకాల సేకరణ, విశ్లేషణ, వినియోగంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విశ్వసనీయ గణాంకాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేసి స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక ఒ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ బి.అనుపమ మాట్లాడుతూ, ప్రతి శాఖ తన పరిధిలోని గణాంక సమాచారాన్ని ఖచ్చితత్వంతో, పారదర్శకతతో, నిర్ణీత గడువులో అందించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి విశ్వసనీయ గణాంకాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్యాల సాధనలో నాణ్యమైన, విశ్వసనీయ, సమయానుకూల గణాంకాలే విజయానికి పునాది అని పేర్కొన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలలో రంగాల వారీ జివిఏ పురోగతిని కీలక పనితీరు సూచికల ద్వారా నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చోట సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పహేలే ఇండియా ఫౌండేషన్ శిక్షకులు జె.అనిల్ కుమార్, బెల్లపు రాగిణి, జోనల్ కోఆర్డినేటర్ యోగేష్ కృష్ణ, జిల్లా విశ్లేషకులు, మండల స్థాయి అధికారులు, సీపీఏపీ యూనిట్ సభ్యులు, యంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా సమగ్ర అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు జూలై 29 :**ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా సమగ్ర అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వర్ణాంధ్ర ఏ 2047 లో భాగంగా వివిధ శాఖల స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జి.డి.డి.పి)పై సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు అమలు చేయనున్న కార్యాచరణ ప్రణాళిక (ఆక్షన్ ప్లాన్) పై జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక మరియు గణాంకాల డైరెక్టర్ బి.గోపాల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం యొక్క స్థానిక వనరులు, ప్రత్యేకతలు మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.వీటితో పాటు స్వల్పకాలిక ప్రయోజనకరమైన కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తక్కువ నీటితో వరి సాగు చేసే ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, వాటిని విస్తృతంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నీటి కొరత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వరి సాగు కంటే ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు.
ముఖ్యంగా ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం తదితర ప్రాంతాల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మామిడి, జామ, దానిమ్మ, సపోటా వంటి అధిక ఆదాయం అందించే వాణిజ్య పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. పశువుల పెంపకానికి సంబంధించిన రుణాలను త్వరితగతిన ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి డివిజన్‌లో స్థానిక వనరులు, వ్యవసాయ అవకాశాలు, ప్రత్యేకతలను గుర్తించి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపాదించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. విండ్ పవర్, సోలార్ పవర్ రంగాల్లో ఉన్న అవకాశాలను మరింత విస్తరించేందుకు కొత్త కంపెనీలను ఆకర్షించే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తన పరిధిలోని అభివృద్ధి పనులపై స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు అందించాలని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు శాఖలతో నిరంతరం సమన్వయం చేస్తూ ప్రతిపాదనలను వేగంగా సిద్ధం చేయించాలన్నారు. పత్తి సాగు చేస్తున్న ప్రతి రైతు క్లస్టర్ బీన్ (గోరుచిక్కుడు), కంది, జొన్న, సజ్జ, బెండ వంటి పంటల్లో కనీసం రెండు పంటలను అంతర పంటలుగా సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి 5 కోర్సు లను గుర్తించి వాటిని కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# మంత్రి నారా లోకేష్ పత్తికొండ పర్యటనపై సీపీఎం బహిరంగ లేఖ

**● సోలార్ భూ లీజు గడువు తగ్గించాలి.. ● సాగునీరు రహదారుల సమస్యలు పరిష్కరించాలి**

**పత్తికొండ జూలై 29 :**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పత్తికొండ పర్యటన సందర్భంగా నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాల ని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ లేఖ విడుదల చేశారు. పత్తికొండ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.హోసూరు గ్రామంలో టాటా పవర్ సోలార్ ప్రాజెక్టు కోసం తీసుకున్న భూముల లీజు ఒప్పందాన్ని 30 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలకు తగ్గించాలని, రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున లీజు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే హంద్రీ కాలువకు హోసూరు సమీపంలో స్లూయిజ్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని కోరారు. హంద్రీనీవా కాలువల నుంచి పెద్దహుల్తి, చిన్నహుల్తి, జూటూరు, దూదేకొండ, కోతిరాళ్ల గ్రామాలకు పంట కాలువల ద్వారా సాగునీరు, తాగునీరు అందించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.టమోటా రైతుల ప్రయోజనాల కోసం నిర్మాణంలో ఉన్న టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని, పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలోని రోడ్లను విస్తరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోనే పత్తికొండ ప్రాంతం నిత్యం కరువుకు నిలయంగా ఉందని, ఇలాంటి ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి పర్యటనలు జరుగుతున్నప్పటికీ పత్తికొండ అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై స్పష్టమైన హామీలు రావడం లేదని విమర్శించారు.హోసూరు గ్రామంలో దాదాపు 1800 ఎకరాల్లో నిర్మిస్తున్న టాటా పవర్ సోలార్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ హాజరవుతున్న నేపథ్యంలో, ఈ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్తున్నామని, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని సీపీఎం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.ఎస్. రాధాకృష్ణ, మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రంగారెడ్డి, వెంకటేశులు, గోపాల్, రామాంజనేయులు, సురేంద్ర, సిద్ధాగౌడ్, ప్రజాసంఘాల నాయకులు ఎం. రవిచంద్ర, ఉశేని, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# వన్డే ఫార్మాట్‌లో గిల్ మళ్లీ నంబర్ 1




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. ఈ నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు సాధించిన గిల్.. ఒక స్థానం మెరుగుపరుచుకుని మళ్లీ నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 801 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. 794 పాయింట్లతో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రెండో స్థానానికి పడిపోయాడు. భారత స్టార్లు విరాట్ కోహ్లీ (767), రోహిత్ శర్మ (758) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే 15 ఏళ్ల బిహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అద్భుతం చేశాడు. జింబాబ్వేతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో అద్భుతంగా రాణించి 151 పరుగులు చేయడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. ఈ ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకిన వైభవ్, ప్రస్తుతం 536 రేటింగ్ పాయింట్లతో 48వ స్థానంలో నిలిచినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. మరో భారత ఆటగాడు ఇషాన్ కిషన్ 910 పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వేపై 60 పరుగులతో అజేయంగా నిలిచిన భారత వైస్ కెప్టెన్ తిలక్ వర్మ రెండు స్థానాలు పైకి ఎగబాకి ఆరో స్థానానికి చేరుకోగా, నిరాశపరిచిన అభిషేక్ శర్మ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో అజేయంగా అర్ధశతకం సాధించిన పాకిస్థాన్ కొత్త కెప్టెన్ బాబర్ ఆజం నాలుగు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పాక్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 17వ స్థానానికి చేరుకోగా, వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 24వ ర్యాంకుకు చేరుకున్నాడు. విండీస్ బౌలర్ షమర్ జోసెఫ్ ఆరు స్థానాలు కిందకు పడిపోయాడు. టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ 10 స్థానాలు ఎగబాకి 26వ స్థానానికి చేరుకున్నాడు. అయితే, భారత బౌలర్లు వరుణ్ చక్రవర్తి (మూడు స్థానాలు), జస్ప్రీత్ బుమ్రా (ఐదు స్థానాలు), అర్షదీప్ సింగ్ (ఎనిమిది స్థానాలు) తమ ర్యాంకులను కోల్పోయారు.

# సత్తా చాటిన హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్





కామన్వెల్త్ క్రీడల్లో హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్ రజతం గెలుచుకున్నారు. భారత బాక్సర్లు ముందంజ వేసి, మరిన్ని పతకాలను ఖాయం చేసుకున్నారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో ఆరవ రోజు భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి వెయిట్‌లిఫ్టర్ హర్జిందర్ కౌర్, లాంగ్-డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ దేశానికి రెండు అత్యుత్తమ రజత పతకాలను అందించారు. అదే సమయంలో ముగ్గురు భారత బాక్సర్లు సెమీఫైనల్స్‌లోకి అడుగుపెట్టి, భారత్‌కు మరో మూడు పతకాలను ఖాయం చేశారు. మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు ఉన్న హర్జిందర్ కౌర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఆమె స్నాచ్ విభాగంలో ముందుగా 99 కేజీలు ఎత్తి ఆ తర్వాత దానిని 101 కేజీలకు మెరుగుపరుచుకుంది. క్లీన్ అండ్ జెర్క్‌లో కూడా 123 కేజీలు, 126 కేజీలు ఎత్తి గేమ్స్ రికార్డులను బద్దలు కొట్టింది. మొత్తంగా 227 కేజీల బరువును విజయవంతంగా ఎత్తి, భారత్‌కు వెయిట్‌లిఫ్టింగ్‌లో ఏడవ పతకాన్ని అందించింది. అయితే, కెనడాకు చెందిన షార్లెట్ సిమోనో మొత్తం 240 కేజీల బరువును ఎత్తి ఆధిపత్యం చెలాయించి స్వర్ణం గెలుచుకుంది. పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంలో ఆసియా క్రీడల కాంస్య పతక విజేత గుల్వీర్ సింగ్ సంచలనం సృష్టించాడు. భారీ వర్షం, ట్రాక్ నిండా నీరు ఉన్నప్పటికీ అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. 27 నిమిషాల 49.78 సెకన్ల వ్యవధిలో రేసును పూర్తి చేసి, స్వర్ణ పతక విజేత కై రాబిన్సన్ (27:48.93) కంటే కేవలం 0.85 సెకన్ల వెనుకంజలో నిలిచి రజత పతకం సాధించాడు. కామన్వెల్త్ గేమ్స్‌లో ఈ ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా గుల్వీర్ సింగ్ సరికొత్త చరిత్రను లిఖించాడు. మహిళల 60 కేజీల విభాగంలో ఆసియా ఛాంపియన్ ప్రియా ఘంఘాస్ ఆతిథ్య క్రీడాకారిణి నియామ్ మిచెల్‌పై 4-1 తేడాతో అద్భుతమైన కమ్‌బ్యాక్ విజయాన్ని సాధించింది. 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ 5-0 తేడాతో నికోల్ క్లైడ్‌ను, పురుషుల 55 కేజీల విభాగంలో జదుమణి సింగ్ జాంబియా బాక్సర్‌ను మట్టికరిపించి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దీని ద్వారా భారత్‌కు కనీసం 3 పతకాలు ఖరారయ్యాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో పర్వీన్ హుడా (2-3), కపిల్ పోఖారియా (90 కేజీలు) తీవ్రంగా పోరాడి ఓటమి పాలయ్యారు. పురుషుల 400 మీటర్ల పరుగులో జాతీయ రికార్డ్ హోల్డర్ విశాల్ టీకే 46.49 సెకన్లలో తన లక్ష్యాన్ని చేరుకుని సెమీఫైనల్‌కు అర్హత సాధించాడు. 45 సెకన్ల లోపు పరుగెత్తిన తొలి భారతీయుడిగా (44.98 సెకన్లు) రికార్డు ఉన్న విశాల్, హీట్ సిక్స్‌లో రెండో స్థానంలో నిలిచి సెమీస్ చేరాడు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో మహిళల 48 కేజీ వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను గోల్డ్ గెలిచి, వరుసగా మూడోసారి కామన్‌వెల్త్ గోల్డ్ సాధించింది. ఇది ఆమెకు చారిత్రాత్మక హ్యాట్రిక్. ఐతే.. ఇది జులై 26న వచ్చిన గోల్డ్. జూలై 28న భారత్‌కు కొత్తగా గోల్డ్ మెడల్ రాలేదు.

# వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయం

- వెస్టిండీస్ చేతిలో 90 పరుగుల తేడాతో పాకిస్థాన్ చిత్తు
- డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాతాళానికి పాక్



వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయంతో ప్రారంభించింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో పాకిస్థాన్ శుభారంభం చేయలేకపోయింది. మంగళవారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన వెస్టిండీస్ 90 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.పూర్తిగా పేస్ ఆధిపత్యం నడిచిన ఈ మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్లే 40 వికెట్లు పడగొట్టారు. 211 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 120 పరుగులకే కుప్పకూలింది. వెస్టిండీస్ పేసర్ జైడెన్ సీల్స్(5/20) ఐదు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేయగా.. పాకిస్థాన్ 282 పరుగులకు ఆలౌటైంది.29 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన వెస్టిండీస్ 181 పరుగులకు ఆలౌటైంది. దాంతో పాక్ ముందు 211 లక్ష్యం నమోదు కాగా.. పాక్ ఛేదించలేకపోయింది. విదేశాల్లో పాకిస్థాన్‌కు ఇది వరుసగా 8వ ఓటమి. ఈ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాకిస్థాన్ పాతాళానికి పడిపోయింది.ఈ డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో ఇప్పటి వరకు 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పాక్.. ఒకే ఒక్క విజయం, 6.66 విన్నింగ్ పర్సంటేజీతో అట్టడుగు స్థానంలో నిలిచింది. వెస్టిండీస్ 11 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 22.73 విజయాల శాతంతో 8వ స్థానంలో కొనసాగుతోంది. భారత్ 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, ఒకటి డ్రా చేసుకొని 48.15 విన్నింగ్ పర్సంటేజీతో ఐదో స్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, 87.50 విన్నింగ్ పర్సంటేజీతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా..4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, 75 విన్నింగ్ పర్సంటేజీతో సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 72.22 విన్నింగ్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతుండగా.. 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 58.33 విజయాల శాతంతో నాలుగో స్థానంలో నిలిచింది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే శ్రీలంకతో రెండు టెస్ట్ సిరీస్‌లతో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాపై విజయాలు సాధించాలి.



# దులీప్ ట్రోఫీ 2026 ఈస్ట్ జోన్ జట్టు ప్రకటన

**జట్టు కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ నియామకం**

**వైస్ కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ ఎంపిక!**

భారత ప్రతిష్టాత్మక దేశీయ క్రికెట్ టోర్నీమెంట్ అయిన దులీప్ ట్రోఫీ 2026 కోసం ఈస్ట్ జోన్ జట్టును ప్రకటించారు. యువ ఆటగాళ్లతో కూడిన ఈ జట్టుకు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరించగా.. 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. చిన్న వయసులోనే ఇలాంటి కీలక బాధ్యతను స్వీకరించడం.. మరో పాత్రలో తనను తాను నిరూపించుకోవడానికి వైభవ్ సూర్యవంశీకి ఓ అవకాశంగా నిలుస్తుంది. గత సంవత్సరం ప్రకటించిన తూర్పు జోన్ జట్టుకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఎంపిక కాగా.. అతడికి ఇంతకు ముందు కూడా కెప్టెన్ గా చేసిన అనుభవం కూడా ఉంది. గతేడాది ఇషాన్ కిషన్ ఫైనల్‌లో హర్యానాను 69 పరుగుల భారీ తేడాతో ఓడించి.. జార్ఖండ్‌కు వారి మొదటి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2026లోని మొదటి ఏడు మ్యాచ్‌లలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కూడా నాయకత్వం వహించాడు.మరోవైపు 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశి వైస్ కెప్టెన్‌గా ఎంపిక కావడం ఈ జట్టుకు ఓ చెప్పుకోదగ్గ విజయం. వైభవ్ సూర్యవంశీ దక్షిణాఫ్రికా పర్యటనలో భారత అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి సిరీస్ విజయాన్ని అందించాడు. వైభవ్ తన కొత్త బాధ్యతను ఎలా నిర్వహిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. భారత ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్ షమీ, ముఖేష్ కుమార్‌లను బౌలింగ్ విభాగంలోకి చేర్చారు. ఈ ఇద్దరు బౌలర్లకు అంతర్జాతీయ క్రికెట్ అనుభవం ఉంది. వారి రాక జట్టు పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేస్తుంది. 2027 ప్రపంచ కప్ జట్టులో షమీకి చోటు దక్కాలని కొంతమంది క్రికెట్ నిపుణులు భావిస్తున్నందున.. షమీ ప్రదర్శనను నిశితంగా గమనిస్తారు. అంతేకాకుండా ఈస్ట్ జోన్ జట్టులో అభిమన్యు ఈశ్వరన్ వంటి బ్యాటర్ కూడా ఉన్నాడు. షాబాజ్ అహ్మద్, అనుకుల్ రాయ్ వంటి ఆల్‌రౌండర్లు కూడా ఉన్నారు. 2026 దులీప్ ట్రోఫీకి ఈస్ట్ జోన్ జట్టు ఇషాన్ కిషన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ కుమార్ ఘరామీ, షాబాజ్ అహ్మద్, సూరజ్ సింధు జైస్వాల్, మహమ్మద్ షమీ, ముఖేష్ కుమార్, కుమార్ కుశాగ్ర, శిఖర్ మోహన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్, శుభ్రాంశు సేనాపతి, డానిష్ దాస్, అభిజిత్ సర్కార్




# జాతీయ జట్టుకు వీడ్కోలు: నెయ్‌మార్



ఫుట్‌బాల్ బ్రెజిల్ జాతీయ జట్టుకు వీడ్కోలు పలుకుతున్నట్లు దిగ్గజ క్రీడాకారుడు నెయ్‌మార్ (34) జూనియర్ తెలిపాడు. 16 ఏండ్ల కెరీర్ నుంచి రిటైర్ అవుతున్నట్లు అతడు అధికారికంగా బుధవారం వెల్లడించాడు. బ్రెజిల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు. ఫిఫా వరల్డ్ కప్-2026లో లీగ్ దశలో బ్రెజిల్ నార్వే చేతిలో 2-1 తేడాతో ఓడిపోయింది.

దీంతో వరల్డ్ కప్ నుంచి బ్రెజిల్ నిష్క్రమించింది. అప్పుడు జాతీయ జట్టుకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు.దేశం తరఫున చెమటో డ్చాను, పసుపు రంగు జెర్సీ వేసుకొని పోరాడాను. ఇక ఆ జెర్సీని ధరించను అని అన్నాడు. ఫుట్‌బాల్ ప్రపంచకప్, కోపా అమెరికా, ఒలింపిక్స్‌లలో ఆడాడు. కోపా సుండామెరికానా టోర్నీలో శాంటోస్ క్లబ్ తరఫున ఆడగా 4-2 తేడాతో యూనివర్సిడాడ్ సెంట్రల్ జట్టు ఓడిపోయింది. ఈ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో సహచర యువ ఆటగాళ్లను వెక్కిరించి, బెదిరించాడని వచ్చిన వార్తలను అతడు ఖండించిన సందర్భంగా జాతీయ జట్టుకు రిటైర్‌మెంట్‌ను ప్రకటించాడు.నెయ్‌మార్ జూనియర్ బ్రెజిల్ జాతీయ జట్టు తరఫున 2010లో అరంగేట్రం చేశాడు. 2013 ఫిఫా వరల్డ్ కప్‌లో విజయం సాధించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. 2016 రియో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. బ్రెజిల్ తరఫున నెయ్‌మార్ 130 మ్యాచ్‌లు ఆడి 80 గోల్స్ సాధించాడు.

# రెండు భాగాలుగా అల్లు,అట్లీల రాకా మూవీ

## వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు

## దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు హిట్ -నటులుగా విజయ్ దేవరకొండ, రీతూవర్మలకు గుర్తింపు

తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. 'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన,

సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు.బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్టాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి విభాగాల్లో రెండు నంది అవార్డులు కూడా ప్రకటించబడ్డాయి.




ఇందులో రీతూ వర్మ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆ సమయంలో నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సినీ పురస్కారాల్లో కూడా 'పెళ్లిచూపులు'కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ చిత్రాన్ని సెకండ్ బెస్ట్ మూవీగా ఎంపిక చేసి చిత్రబృందాన్ని సత్కరించింది. దీంతో విడుదలై పదేళ్లు పూర్తయినా 'పెళ్లిచూపులు' ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'రామాయణం' తర్వాత మరో మైథాలజీ..

## సాయి పల్లవి కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్!

సినిమా ఇండస్ట్రీలో సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఏకైక నటి సాయి పల్లవి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో సౌత్ నుంచి నార్త్ వరకు అగ్ర హీరోయిన్‌గా దూసుకుపోతోంది. త్వరలో 'రామాయణం'లో సీతగా కనిపించనున్న ఈ సహజ నటి, మరో మైథాలజీ సినిమాకు కూడా ఓకే చెప్పినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. వివరాలు చూద్దాం.. ప్రత్యేకమైన పాత్రలతో సరికొత్త ట్రెండ్: ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లకు తమ వర్సటాలిటీని నిరూపించుకునే అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. కానీ సాయి పల్లవి మాత్రం కథల ఎంపికలో సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక మీడియం రేంజ్ హీరోల నుంచి పాన్ ఇండియా సినిమాల వరకు, నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు బిజీ హీరోయిన్‌గా మారింది. వెండితెర సీతమ్మగా అలరించేందుకు సిద్ధం: ప్రస్తుతం ఆడియన్స్ అందరూ ఈ దీపావళికి థియేటర్లలోకి రాబోతున్న 'రామాయణం' సినిమా కోసం తీవ్ర ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇందులో సీతమ్మ పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది. ఈ బాలీవుడ్ విజువల్ వండర్‌లో ఆమె పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో అని దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు చాలా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. 'తండేల్' తర్వాత మరో తెలుగు ప్రాజెక్ట్: తెలుగులో 'తండేల్' సినిమా తర్వాత సాయి పల్లవి కొత్తగా ఏ ప్రాజెక్ట్‌కూ సంతకం చేయలేదు. దీంతో ఆమె తదుపరి తెలుగు సినిమా ఏదోనని ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా దర్శకుడు కిషోర్ తిరుమల ఆమెకు ఒక పవర్‌ఫుల్ కథ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక 'అమ్మోరు' తరహా కథాంశంతో సాగే ఒక మైథాలాజికల్ కథకు సాయి పల్లవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. క్యూలో ఉన్న సౌత్ ప్రాజెక్టులు: ఒకవైపు మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతికి జోడీగా ఒక సినిమా, అలాగే ధనుష్‌తో 'ఓమ్' అనే తమిళ చిత్రంలో నటిస్తూ సాయి పల్లవి బిజీగా ఉంది. ఇక ఈ కమిట్‌మెంట్స్ పూర్తి కాగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కే ఈ భారీ మైథాలజీ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. 'రామాయణం' తర్వాత సాయి పల్లవి కెరీర్‌లో రాబోతున్న వరుసగా రెండో మైథాలాజికల్ ఫిల్మ్ ఇది కావడం విశేషం. దేవుళ్ల కథ నేపథ్యం, భారీ బడ్జెట్‌తో తెరకెక్కే ఇలాంటి చిత్రాలలో సాయి పల్లవి తనదైన నటనతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ వార్త నిజమైతే సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండుగే అని చెప్పాలి.



# 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్




యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ,

# ఆదర్శకుటుంబం నుంచి సంపూర్ణ పాత్ర పరిచయం

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




# చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

## వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com